తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
30 జనవరి 2026




## శ్రీలక్ష్మి భవిష్యత్తులో మరిన్ని
# ఉన్నత విజయాలు సాధించాలి

- విద్యార్థులు శ్రీలక్ష్మిని ఆదర్శంగా తీసుకోవాలి
- శ్రీలక్ష్మి ప్రతివిద్యార్థికి స్ఫూర్తిదాయకం
- ఫైర్ స్టేషన్ అధికారి గడ్డం జలంధర్ రెడ్డి



**తాండూరు జనవరి 29(జనంసాక్షి) :** శ్రీలక్ష్మి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఫైర్ స్టేషన్ అధికారి గడ్డం జలంధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూరు పట్టణం పైర. స్టేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో, అక్షరా హై స్కూల్ విద్యార్థిని, 9వ తరగతి చదువుతున్న శ్రీలక్ష్మిని ఘనంగా సన్మానించారు..తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహిస్తూ జాతీయ స్థాయి ఖో-ఖో అండర్-14పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచిన సందర్భంగా గౌరవ కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థిని శ్రీలక్ష్మిసాధించిన ఈ విజయం కేవలం వ్యక్తిగత విజయంగా మాత్రమే కాకుండా, పాఠశాల క్రీడా రంగానికి, జిల్లాకు, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. కఠినమైన శిక్షణ, అంకితభావం, క్రమశిక్షణతో జాతీయ స్థాయికి చేరుకోవడం ప్రతి విద్యార్థికి ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూరు ఫైర్ స్టేషన్ అధికారి గడ్డం జలంధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంపొందించడం ద్వారా శారీరక దృఢత్వం తో పాటు మానసిక స్థైర్యం కూడా పెరుగుతుందని అన్నారు. చిన్న వయసులోనే జాతీయ స్థాయికి చేరుకున్న శ్రీలక్ష్మిప్రతి విద్యార్థికి స్ఫూర్తిగా నిలుస్తుందని, భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.సమాజానికి నిజమైన సేవకులైన ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి లభించిన ఈ ప్రోత్సాహం విద్యార్థుల్లో కలలు, క్రమశిక్షణ, సంకల్పంను మరింత బలపరుస్తుందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.ఈ సన్మాన కార్యక్రమంలో అక్షరా హై స్కూల్ డైరెక్టర్లు యూనస్, ప్రవీణ్, శ్రీకాంత్, శోభారాణి, రవీందర్ రెడ్డిలు పాల్గొని విద్యార్థిని శ్రీలక్ష్మిని అభినందించారు. అలాగే ఆమె విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన పి.ఈ.టి. గోపాల్ నాయక్ మరియు రవీందర్ కూడా కార్యక్రమానికి హాజరై, అందించిన శిక్షణ వివరాలను తెలిపారు.ఈ సందర్భంగా అక్షరా హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.మోహన్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ మా విద్యార్థిని ప్రతిభను గుర్తించి, ఆమెను గౌరవించిన తాండూరు స్టేషన్ ఫైర్ డిపార్ట్మెంట్ మరియు స్టేషన్ ఫైర్ అధికారి గడ్డం జలంధర్ రెడ్డి కి మా పాఠశాల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం విద్యా రంగం--సేవా రంగం కలిసి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నదానికి మంచి ఉదాహరణగా నిలిచిందని పాఠశాల యాజమాన్యం అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఎస్‌జిటియు డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

### రాష్ట్ర సహా ప్రధాన కార్యదర్శి పండుగ అంజయ్య



**తలకొండపల్లి జనవరి 29(జనంసాక్షి):** తెలంగాణ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం 2026 నూతన సంవత్సరానికి చెందిన డైరీ,క్యాలెండర్ ను గురువారం తలకొండపల్లి స్కూల్ కాంప్లెక్స్ లో ఉపాధ్యాయ సంఘం నాయకులతో కలిసి ఎస్ జిటియు రాష్ట్ర సహా కార్యదర్శి పండుగ అంజయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవో నెంబర్ 25 ప్రకారం ఉపాధ్యాయుల సర్దుబాటు గ్రామీణ ప్రాంతం పాఠశాలలు మూసివేసే పరిస్థితి వస్తుందని వెంటనే జీవోను రద్దు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలనీ, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటేనే నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పడకల్ జిహెచ్ఎం రాందాస్,ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పాండు,ఎస్జిటియు జిల్లా నాయకులు కబీర్,కవిత,హరీష్ రెడ్డి,మల్లేష్,లావణ్య,సాయిబాబా పాల్గొన్నారు

# గ్రామ ప్రజలకు నీటి కష్టాలు తీర్చడమే ప్రథమ లక్ష్యం

- ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతాం.
- దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు.



**తాండూరు జనవరి 29(జనంసాక్షి) :** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలకు నీటి కష్టాలు తీర్చడమే ప్రథమ లక్ష్యమని దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు వెల్లడించారు. గురువారం యాలాల మండలం దేవనూర్ గ్రామంలోని రెండో (2)వ వార్డులో గత కొన్ని ఎన్లు గా వార్డు ప్రజలకు నీటి కష్టాలు ఏర్పడ్డాయి. దీంతో వెంటనే స్పందించిన దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు బోరు బావికి మోటార్ బిగించి వార్డు ప్రజలకు నీటి కష్టాలు తొలగించారు.దింతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు ప్రజా సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.గ్రామాన్ని ఆదర్శంగా తీర్చడమే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. గ్రామంలో మరిన్ని సమస్యలు తమ దృష్టిలో ఉన్నాయని వాటిని కూడా దశల వారిగా పరిష్కరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు మెంబర్ గుడ్ల చంద్రయ్య, యువనాయకులు కిరణ్ కుమార్, బొడ్కా మల్లేశం, మాజీ ఎంపీటీసి. గోపాల్, మెట్లి కృష్ణ,బక్కప్ప, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండలం బీజేపీ పార్టీ అనుబంధ కమిటీలు నియామకం

- స్థానిక సమస్యలపై పోరాటం చేయాలి
- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి



**మహేశ్వరం,జనవరి29(జనంసాక్షి):** గ్రామాలలో నెలకొన్న స్థానిక సమస్యలపై బీజేపీ నాయకులు రిలే నిరాహార దీక్షలు నిర్వహించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి అన్నారు.గురువారం మహేశ్వరం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు యాదిష్ మహేశ్వరం మండలం బీజేపీ పార్టీ అనుబంధ కమిటీల అధ్యక్షుల పేర్లను ప్రకటించారు.ఎన్టీఆర్ తండా కు చెందిన కాట్రావత్ వినోద్ నాయక్ ను యువ మోర్చా అధ్యక్షుడిగా, తుమ్మలూరు గ్రామానికి చెందిన గోల్కొండ రఘువీర్ ను ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా,సుభాన్ పూర్ గ్రామానికి చెందిన ఎర్ర పాండును కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా,నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గొల్లూరి మాధవ్ ను ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా, నాగిరెడ్డిపల్లి తండాకు చెందిన ఆంగోత్ కృష్ణ నాయక్ ను ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా, మహేశ్వరం గ్రామానికి చెందిన సయ్యద్ ఫరీద్ ను మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా నియమించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రావణ్ కుమార్, ఉపేందర్, ఉపాధ్యక్షులు రూప్ సింగ్ నాయక్,కంది శ్రీనివాస్, బోర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సీఎం కప్ మండల స్థాయి క్రీడలు ప్రారంభం

- క్రీడల్ని ప్రారంభించిన సర్పంచ్ మస్కు అనిత శరణం
- క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించే క్రీడలు : ఎంఈఓ పాండురంగారెడ్డి



**యాచారం, జనవరి 29 (జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో క్రీడాకారుల కోలాహలం నడుమ యాచారం జడ్పీ హైస్కూల్లో సీఎం కప్ - 2025 మండల స్థాయి క్రీడా పోటీలను సర్పంచ్ మస్కు అనిత శరణం అట్టహాసంగా ప్రారంభించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, వివిధ గ్రామాల క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వాలీబాల్ క్రీడలో ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పాండురంగారెడ్డి మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని సూచించారు. సీఎం కప్-2025 కార్యక్రమం విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంచడంలో ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ప్రియాంక, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేష్, యాదమ్మ, శ్రీనివాస్, మల్లయ్యా, భాస్కర్ , ఆంజనేయులు, ప్రశాంతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు గ్రామ యువకులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యం నిల్వ చేసుకునేందుకు గోదాం

- భూమి పూజ చేసిన ఎంపీడీవో సృజన సాహిత్య



**మోమిన్ పేట జనవరి 29.( జనం సాక్షి) :** రైతులు తమ పండించిన పంట దాన్యమును నిల్వ చేసుకునేందుకు స్టోరేజ్ గోదాంలు ఉపయోగపడతాయని మూమెంట్పేట ఎంపీడీవో సృజన సాహిత్య అన్నారు. గురువారం మోమినిపేట మండల పరిధిలోని వెల్చాల్ గ్రామ సమిపంలోగల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ సమీపంలోఉపాధిహామి పథకంలో పది లక్షల నిధులతో మంజూరైన వర్క్ షెడ్ నిర్మాణం కోసం సర్పంచ్ కావలి శ్రీనివాస్ తో కలిసి ఎంపీడీవో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్క్ షెడ్ స్టోరేజ్ గోదాం నిర్మాణం చేసుకోవడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, పరిసర ప్రాంత రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుట్టను తొలచి గుడిగా మలిచిన పరమయ స్వామినిఆమె అభినందించారు. కేవలం ఒక వ్యక్తి ద్వారా ఇలా చేయడం సాధ్యమైందా అని ఆమె ఆశ్చర్య పోయారు. సమీపంలోని నర్సరీని తనిఖీ చేశారు. నర్సరీ నిర్వహణలో తగు జాగ్రత్తలు పాటించి సరైన రీతులో ఉంచాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కావలి శ్రీనివాస్ ఉప సర్పంచ్ రాజాల రమేష్ ముదిరాజ్. ఎంపీఓ యాదగిరి వార్డు సభ్యులు , పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘురాం రెడ్డి, ప్రవీణ్ కుమార్, దామోదర్ సాగర్, రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి రమేష్ సాగర్, సిరాజ్ ఎజాజ్ పటేల్, పోచయ్యగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మనోధైర్యం

**తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**



**తాండూరు జనవరి 29(జనంసాక్షి):** మృతుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మనోధైర్యం కల్పిస్తూ పరామర్శించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉత్తమ్ చంద్ బావ నీరటి అనంతయ్య స్వర్గస్తులయ్యారు. అదేవిధంగా మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ తండ్రి కిషన్ ప్రసాద్ స్వర్గస్తులైయ్యారు.మరోవైపు బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామానికి చెందిన మడపతి చంద్రశేఖర్ తల్లి మహాదేవమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి గురువారం అయా గ్రామాల మృతుల కుటుంబాలకు చెరుకుని వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అయన వెంట రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, బషీరాబాద్ ఉప సర్పంచ్ రజాక్, ఎయంసి డైరెక్టర్ వడ్డే హన్మంతు, బన్సీలాల్, శంకరప్ప, ప్రశాంత్ ఖాసింపూర్ సర్పంచ్ రాఘవేందర్, నర్సిములు, మాజీ వైస్ ఎంపీపీ ఖాలేద్, సుధాకర్ రెడ్డి, బిచ్చిరెడ్డి, మహంతయ్య, మైల్వార్ రాజు మరియు తదితరులు ఉన్నారు.

## శివ స్వాములకు అన్నప్రసాద వితరణ



**కేశంపేట, జనవరి 29 (జనంసాక్షి) :** మండల పరిధిలోని వేముల నర్వ గ్రామ శివాలయంలో శివదీక్ష ను చేపట్టిన భక్తులకు మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నదాన ప్రసాద వితరణ చేపట్టారు. తాండ్ర విశాల యువసేన సభ్యులు సరికొండ రమేష్, బోడ కృష్ణ, మంగలి శేఖర్, ప్రేమ్ చారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన వితరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున శివ స్వాములు హాజరయ్యారు.

## గ్రామీణ రోడ్లకు మహర్దశ

**కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు బీస కరుణాకర్ రెడ్డి**



**కేశంపేట, జనవరి 29 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీ ణ ప్రాంతాలలో ఉన్న రోడ్లకు మహర్దశ వచ్చిందని కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు బీస కరుణాకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కాకునూరు గ్రామం నుండి తొమ్మిది రేకుల గ్రామం వరకు ఐదు కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంట్రాక్టర్ గోపాల్ రెడ్డి తో కలిసి కరుణాకర్ రెడ్డి పరిశీలించారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రహదారులను నిర్మించి రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , సహకరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ వీరేష్ కు కరుణాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భోధునం పల్లి సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్, మంగలి గూడా సర్పంచ్ కొట్టం నరేందర్ రెడ్డి, నాయకులు విజయ రెడ్డి, పర్వతాలు, హరీశ్వర్ రెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**కొడంగల్ ,జనవరి 29 (జనంసాక్షి):** కొడంగల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏయే ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా తెలియజేయాలని, ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వివరాలను పరిశీలించారు.1 నుండి 12 వార్డులు 4 కౌంటర్లు, 8 మంది ఆర్ ఓ లు నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్లు దాఖ లు చేసే విషయం లో అభ్యర్థు లకు అవసరమైన సహకారం అందించాలని, ఏమైనా సందేహాలు ఉంటే సొంత నిర్ణయం తీసుకోకుండా పై అధికారులను సంప్రదించాలని సిబంది కి సూచించారు. నామినేషన్ కేంద్రాలలో హెల్ప్ డెస్క్ తో పాటు పోలీస్ బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు



కలెక్టర్ తెలిపారు.సెన్సేటివ్ లొకేషన్ లు గుర్తించి పూర్తి స్థాయి లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ ప్రసాద్ అకాల మరణం చెందడం బాదాకరం

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తాండూరు జనవరి 29(జనంసాక్షి):** కిషన్ ప్రసాద్ అకాల మరణం చెందడం అత్యంత బాదాకరమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు నియోజకవర్గంలో ని బషీరాబాద్ పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ తండ్రి కిషన్ ప్రసాద్ అకాల మరణం చెందడంతో, వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి నివాళు లర్పించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్ బావ నీరటి అనంతయ్య అకాల మరణం చెందడంతో, పార్థివదేహానికి నివాళులర్పించిన తాండూరు ఎమ్మెల్యే బీఎంఆర్.

## రెండవ రోజు 97 నామినేషన్ దాఖలు

**వివరాలు వెల్లడించిన మున్సిపల్ అధికారులు**




**తాండూరు జనవరి 29(జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో ని మున్సిపల్ కార్యాలయంలో రెండవరోజు 97 నామినేషన్ దాఖలు అయ్యాయని మున్సిపల్ అధికారులు వివరాలు వెల్లడించారు. గురువారం నామినేషన్ వేసిన వ్యక్తుల వివరాలు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 37 మంది, బీఆర్ఎస్ పార్టీ నుంచి 37 మంది, బీజేపీ నుంచి 18 మంది, ఎంఐఎం నుంచి 8 మంది, ఇతర పార్టీల నుంచి 4 మంది, స్వతంత్ర అభ్యర్థులు 4మంది నామినేషన్లు వేసినట్లు మున్సిపల్ కమీషనర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. మొదటి రోజు 11 నామినేషన్లు రాగా రెండో రోజు 97 నామినేషన్లతో కలిసి మొత్తం 108 వరకు నామినేషన్లు చేరుకున్నాయని తెలిపారు. మరోవైపు నామినేషన్లు వేసేందుకు బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఉత్సాహంగా వచ్చారు. బ్యాండ్ బాజాలతో ఊరేగింపుగా కార్యాలయం వద్దకు చేరుకున్నారు.

## మట్టిని తరలిస్తున్న వాహనాల పట్టివేత



**కేశంపేట జనవరి 29 (జనంసాక్షి) :** మండల పరిధిలోని వేముల నర్వ గ్రామ శివారులో ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి త్రవ్వకాలు, అక్రమ తరలింపు పై మండల పోలీసులు ఉక్కు పాదం మోపారు. సర్వేనెంబర్ 138 భూమి నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో పోలీసుల అక్కడికి చేరుకొని అనుమతులను పరిశీలించారు. మట్టి త్రవ్వకాలకు సంబం ధించి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకపోవడంతో జెసిబి, టిప్పర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించారు. మట్టిని తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ నరహరి తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## ఉత్సాహంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు

**క్రీడలను ప్రారంభించిన కొందుర్గు ఎస్ఐ రవీందర్ నాయక్**



**కొడంగల్ ,జనవరి 29 (జనంసాక్షి):** కొందుర్గు మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో ముఖ్యమంత్రి కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక సర్పంచ్ చౌదపురం ప్రభాకర్, కొందుర్గు మండల విద్యాధికారి గాయత్రి , ఎస్సై రవీందర్ నాయక్ ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఆటలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసం కలగడమే కాకుండా శరీర దారుఢ్యం పెరుగుతుందని తెలిపారు.క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే తత్వం క్వాలిటీస్ తో కూడిన నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ సీఎం కప్ పోటీలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ చిప్ప చందు, వార్డు సభ్యులు దుర్గని శ్రీను, ముత్యాలు, శ్రీకాంత్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సొసైటీలో నరేన్ ఎలైట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**శేరిలింగంపల్లి, జనవరి 29 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధి అయ్యప్ప సొసైటీలో నరేన్ ఎలైట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అపోలో ఫార్మా సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి పరిసర ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావడం జరిగింది. అపోలో హాస్పిటల్‌కు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు ఈ ఉచిత వైద్య శిబిరంలో తమ సేవలను అందిస్తూ పేదలు, అవసరమైన వారికి ఉచిత వైద్య సేవలు అందించారు. క్యాంప్‌లో సాధారణ వైద్య పరీక్షలు, వైద్యుల కన్సల్టేషన్లు, ఉచిత మందుల పంపిణీని చేపట్టడం జరిగింది. దీంతోపాటు క్యాన్సర్ నివారణపై అవగాహన సదస్సునుసైతం కొనసాగించినట్లు నిర్వాహకులు తెలియజేశారు. నరేన్ ట్రస్ట్ చైర్మన్ చాగన్ లా నరేంద్రనాథ్ క్యాంప్‌ను సందర్శించి, సేవలందించిన వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ క్యాంప్‌లో అపోలో వైద్యులు డాక్టర్ కావేటి అఖిల్ కుమార్, పారామెడిక్ కింథల శ్యామ్, కమ్యూనిటీ ఎగ్జిక్యూటివ్ మౌనిక, ట్రాన్స్‌పోర్ట్ కోఆర్డినేటర్ ఖ్వాజా సేవలందించారు.

